రాగం: వకుళాభరణం

తాళం: ఝంపె

ఇన్ని జదువనేల యింత వెదకనేల
కన్ను దెరచుట యొకటి కనుమూయుటొకటే

1. వలెననే దొకమాట వలదనే దొకమాట
సిలుగులీ రెంటికిని చిత్తమే గురి (అవును)
వలెనంటె బంధము వలదంటె మోక్షము
తెలిసి విజ్ఞానులకు తెరువిది యొకటే

2. పరమనే దొకటే ప్రపంచ మొకటే
సిరులనీ రెంటికిని జీవుడే గురి (అవును)
యిరవై వేంకటేశు డిహపరములకర్త
శరణాగతులకెల్ల సతమీతడొకడే